


SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 29 జనవరి 2024






# అభివృద్ధి – సంక్షేమం నినాదంతో ఎన్నికలకు సిద్ధమవుదాం

* తెనాలి నియోజకవర్గ ముఖ్యనేతల సమావేశంలో జనసేన పీఏసీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్

శతఘ్ని న్యూస్: వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్ అనే దృఢ సంకల్పంతో ప్రతి ఒక్కరు ఎన్నికలకు సన్నద్ధం కావాలని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు పిలుపునిచ్చారు. అభివృద్ధి – సంక్షేమం నినాదంతో.. పేదరిక నిర్మూలన అజెండాతో ముందుకు వెళ్దామని తెలిపారు. రూ.12 లక్షల కోట్ల అప్పులు చేసిన జగన్ ప్రభుత్వంలో అభివృద్ధి జాడలు మాత్రం కనబడడం లేదన్నారు. ఇప్పుడు సిద్ధం.. సిద్ధం అంటూ ఎన్నికలు అంటే ఏదో యుద్ధవాతావరణం అన్న భావన కలిగించే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. ఆదివారం తెనాలిలో నియోజకవర్గానికి చెందిన ముఖ్యనేతలతో సమావేశం అయ్యారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అందరికీ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మాట్లాడుతూ.. "ప్రతిపక్షాల మీద దాడులు చేస్తూ ఎన్నికల ముందే వైసీపీ ప్రభుత్వం యుద్ధ వాతావరణం సృష్టిస్తోంది. మన పోరాటం ప్రజాస్వామ్యయుతంగానే ఉండాలి. తెనాలి నియోజక వర్గాన్ని అభివృద్ధి చేసుకోవడం మన బాధ్యత. పొత్తులో పరస్పరం సహకరించుకుంటూ ముందుకు వెళ్దాం. భవిష్యత్తులో శ్రీ పవన్ కళ్యాణ్ గారు, శ్రీ చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో అద్భుతంగా ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటు చేసుకోబోతున్నాం. అభివృద్ధి – సంక్షేమం అంటే ఏంటో చేసి చూపిద్దాం. సోమవారం పొన్నూరు నియోజకవర్గంలో నిర్వహించే శ్రీ చంద్రబాబు నాయుడు గారి రా.. కదలిరా.. సభలో జనసేన శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాల"న్నారు.

# విజయోత్సవ సభను తలపించిన "బత్తుల" ఆత్మీయ సమావేశం




**రాజానగరం గ్రామంలో "జనశ్రేణుల ఆత్మీయ సమావేశం" అత్యంత విజయవంతం**

**జనసేన – టిడిపి పొత్తులో భాగంగా.. రాజానగరం నియోజకవర్గాన్ని జనసేన పార్టీకి కేటాయించినట్టు సేనాని ప్రకటన చేయడంతో నియోజకవర్గంలో అంబరాన్నంటిన సంబరాలు**

**100% శ్రీ పవన్ కళ్యాణ్ గారు నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటా.. టిడిపి శ్రేణులను గౌరవిస్తూ.. వారితో సమన్వయంతో పొత్తుధర్మాన్ని పాటిస్తూ... భారీ మెజారిటీ లక్ష్యంగా ముందుకు సాగుతాం.. "బత్తుల"**

**రాజానగరం గ్రామం నుండి జనసేన పార్టీలో కొనసాగుతున్న వరస భారీ చేరికలు.. డీలాపడి నిర్వేదంలో కూరుకుపోయిన వైసిపి..**

**రాజానగరం నియోజకవర్గంలో వైసీపీ నాయకుల అవినీతి, అరాచకం, బ్లేడ్ బ్యాచ్ దురాగతాలు తారాస్థాయికి చేరాయి, వారిని తరిమికొట్టే సమయం ఆసన్నమైంది యుద్ధానికి సిద్ధమవ్వండి సైనికులారా.. వైసీపీపై రోమాలు నిక్కపొడుచుకునేలా తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తిన "బత్తుల"**

శతఘ్ని న్యూస్: రాజానగరం నియోజకవర్గం: రాజానగరం మండలం, రాజానగరం గ్రామంలో రాయల్ కన్వెన్షన్ హాల్లో శనివారం జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు రాజానగరం నియోజకవర్గాన్ని.. జనసేన టిడిపి పొత్తులో భాగంగా.. జనసేన పార్టీకి కేటాయిస్తూ ప్రకటించిన శుభ సందర్భాన్ని పురస్కరించుకొని.. రానున్న ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం అలానే టిడిపి శ్రేణులతో సమన్వయం, వారిని గౌరవిస్తూ, పొత్తు ధర్మాన్ని పాటిస్తూ. జన శ్రేణులకు దశదిశా నిర్దేశం చేయడానికి.. రాజానగరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ శ్రీ బత్తుల బలరామకృష్ణ గారి ఆధ్వర్యంలో జరిగిన "జనశ్రేణుల ఆత్మీయ సమావేశం" నియోజకవర్గ నలుమూలల నుండి సీనియర్ నాయకులు, జనసైనికులు, వీర మహిళలు భారీగా తరలి రావడంతో.. శ్రేణుల కేరింతల, ఆనందాల నడుమ అత్యంత వైభవంగా జరిగింది. ముందుగా కార్యక్రమంలో పలువురు సీనియర్ నాయకులు జనసేన పార్టీలో చేరిన 'బత్తుల' దంపతులు ఈ రెండు సంవత్సరాల కాలంలో చేసిన సేవలు, రాత్రనకా పగలనకా నిరంతరం శ్రమించిన తీరును సంస్థాగత నిర్మాణం చేపట్టి క్షేత్రస్థాయిలో జనసేన పార్టీని సామాన్య ప్రజలకు సైతం చేరువ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, పేదలకు చేసిన ఆర్థిక సహాయాలు మరియు పాదయాత్ర ద్వారా వారు జనసేన పార్టీని రాష్ట్రం నలుమూలలా తెలిసేలా చేసిన తీరును కొనియాడుతూ బత్తుల బలరామకృష్ణ లాంటి నాయకుడు తమకు దొరకడం అదృష్టమని బలరామకృష్ణ గారి నాయకత్వంలో రాజానగరం నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి పరచుకుంటామని ఈ సందర్భంగా ప్రసంగించారు. అనంతరం శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి గారు మాట్లాడుతూ.. ఈ రెండు సంవత్సరాల కాలంలో మాకు సహకరించిన నియోజకవర్గంలోని జనసేన నాయకులకు, జనసైనికులకు, వీరమహిళలకు.. ఈరోజు జనశ్రేణులకు కృతజ్ఞతలు తెలుపుతూ.. ఎవరెన్ని కష్టాలు పెట్టినా, ఎవరెన్ని నిందలు వేసినా.. పవన్ కళ్యాణ్ గారి ఆశయం కోసం మరింతగా పోరాడుతానే తప్ప.. రాజీ పడమని మీ అందరి సహకారంతో మేము పడిన కష్టాన్ని అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారు గుర్తించి ఈ రోజు రాజనగరం నియోజకవర్గంలో పోటీ చేసే అవకాశం కల్పించారని, రానున్న రోజుల్లో మీ అందరి సహాయ సహకారాలతో మరింతగా పార్టీ అభివృద్ధి కోసం, నియోజకవర్గ అభివృద్ధి కోసం కష్టపడతానని.. మీ అందరి సహకారం ఇలానే ఉండాలని కోరుకుంటూ ఈ రెండు సంవత్సరాల కాలంలో సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నా'నన్నారు. అనంతరం రాజానగరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్, ఈ కార్యక్రమ విశిష్ట అతిథి శ్రీ బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ.. జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ ఎంతో నమ్మకంతో... కొంత కాలం క్రితం ఇన్చార్జి పదవిని, ఇప్పుడు రాజానగరం నియోజకవర్గ సీటును జనసేన పార్టీకి కేటాయిస్తూ, మాపై ఉంచిన నమ్మకాన్ని 100% నిలబెట్టుకుంటూ... వారి ఆశయాలను పూర్తిస్థాయిలో ముందుకు మరింతగా తీసుకువెళతామని, సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న శ్రీ చంద్రబాబు నాయుడు గారి సేవలు రాష్ట్రానికి అవసరమని, నియోజకవర్గంలో టిడిపి శ్రేణులను గౌరవిస్తూ, వారితో సలహాలు సంప్రదింపులు అనుక్షణం జరుపుతూ.. రాజానగరం నియోజకవర్గంలో రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీ వచ్చేలా కష్టపడాలని, ఈ రెండు సంవత్సరాలు కాలంలో తన ఎదుగుదలకు... ఎంతో కష్టపడి పని చేసిన సీనియర్ నాయకులకు, జనసైనికులకు, వీరమహిళలకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ.... వైసిపి నేతలు ఎన్నో అసత్యపు ప్రసారాలు చేసినా మీరు ఇచ్చిన సపోర్ట్ తోనే ధైర్యంగా ముందడుగు వేసి ఈరోజు ఈ స్థాయికి రావడం జరిగిందని... ఇదే సపోర్ట్ తొ రానున్న ఎన్నికల్లో మనమందరం సమిష్టిగా పనిచేసి, వైసీపీ విముక్త రాజానగరాన్ని సాధించి మన సంపదను కాపాడుకుందామని, అవినీతి లేని ప్రజా సుపరిపాలన అందించి, మన రాజానగరాన్ని మనమే అభివృద్ధి చేసుకుందామని పిలుపునిస్తూ.. పార్టీలో అభివృద్ధి కోసం కష్టపడిన ప్రతీ ఒక్కరికి తగిన గుర్తింపు, గౌరవం ఇస్తామని.. రానున్న ఎన్నికల్లో పూర్తిస్థాయిలో యుద్ధం చేసి రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో రాజానగరం నియోజకవర్గాన్ని గెలిపి.. శ్రీ పవన్ కళ్యాణ్ గారు మనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, వారికి రిటర్న్ గిఫ్ట్ ఇద్దామని, జనసేన పార్టీలో మా బాధ్యత మరింత పెరిగిందని.. జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి నమ్మకాన్ని వమ్ము చేయబోమని రేపు రాబోయే ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పోరాడి.. భారీ మెజారిటీతో రాజానగరం సీటును జనసేన ఖాతాలో వేస్తామని తెలుపుతూ.. "జనశ్రేణుల ఆత్మీయ సమావేశం" ఇంత ఘనంగా నిర్వహించిన జనశ్రేణులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ.. అధికార వైసిపి వారు ఓటమి భయంతోనే జనసేన పార్టీపై, తనపై విషం కక్కుతున్నారని వాళ్లు ఎన్ని ఇబ్బందులు పెట్టినా, ఎన్ని అక్రమ కేసులు బనాయించిన మరింతగా పోరాడుతానే తప్ప, ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పార్టీ కోసం, శ్రీ పవన్ కళ్యాణ్ గారి కోసం పని చేస్తానని ప్రజల పక్షాన బలంగా నిలబడతానని పవన్ కళ్యాణ్ గారు గర్వపడేలా, టిడిపి శ్రేణులు గౌరవిస్తూ వారి సమన్వయంతో సహకారంతో రాజానగరం నియోజకవర్గాన్ని అభివృద్ధి పరుస్తామని, 2024 రాజానగరం నియోజకవర్గాన్ని జనసేన పార్టీకి కేటాయించిన సందర్భంగా మాకు అభినందనలు, శుభాకాంక్షలు, సత్కారుల అందజేసినందుకు నియోజకవర్గం ప్రజలకు, సీనియర్ నాయకులకు, జనసైనికులకు వీరమహిళలకు, టిడిపి సీనియర్ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలుపుతూ.. ప్రజావ్యతిరేక పాలన చేస్తున్న ఈ వైసీపీ సర్కార్ను ప్రజలందరూ ఐక్యమై త్వరగా ఇంటికి పంపాలని, సమాజానికి ఎంతో చేయాలని పరితపిస్తున్న అధినేత పవన్ కళ్యాణ్ గారు లాంటి నిజాయితీపరుడికి అలానే ఎంతో సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న శ్రీ చంద్రబాబు గారి ఇరువురి నా నాయకత్వంలో ఉమ్మడి ప్రభుత్వానికి ఒక అవకాశం ఇచ్చి ప్రజలందరూ ఆశీర్వదించి జనసేన టిడిపి కూటమిని గెలిపించాలని అభ్యర్థిస్తూ, "జనసేన ఆత్మీయ సమావేశాన్ని ఘనవిజయం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నా' అన్నారు. ఈ సందర్భంగా రాజనగరం నియోజకవర్గ అసెంబ్లీ సీటును జనసేన టిడిపి పొత్తులో భాగంగా జనసేన పార్టీకి కేటాయిస్తూ నిన్నటి రోజున అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారు చేసిన ప్రకటనను స్వాగతిస్తూ ఆనందాలు వ్యక్తం చేస్తూ, నియోజకవర్గంలో నలుమూలల నుండి అనేకమంది తరలివచ్చి శ్రీ బత్తుల బలరామకృష్ణ గారికి పుష్పగుచ్చాలతో అభినందనలు, శుభాకాంక్షలు తెలుపుతూ.. పార్టీ అభివృద్ధికి, నియోజవర్గంలో ఎంతోమంది పేద ప్రజలకు వారు చేసిన సేవలకు గుర్తుగా సాలువాలతో సత్కరించారు. నాయకులు, జనసైనికులు, వీరమహిళలు భారీ ఎత్తున తరలి రావడంతో ఈ జనసేన ఆత్మీయ సమావేశం అత్యంత విజయవంతం అయింది.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 29 జనవరి 2024







# జనసేన జెండాను ఆవిష్కరించిన వరికూటి నాగరాజు



శతఘ్ని న్యూస్: మార్కాపురం నియోజకవర్గం: పొదిలి పట్టణంలోని రాంనగర్ శ్రీ రామ యోగి స్వామి తిరునాళ్ల సందర్భంగా రామ్ నగర్ కాలనీలో జనసేన పార్టీ అభిమానులు ఏర్పాటు చేసిన జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో కనిగిరి నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి నాగరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం నియోజకవర్గ జనసేన సమన్వయకర్త ఇమ్మడి కాశీనాథ్ పాల్గొన్నారు. తదుపరి జనసేన పార్టీ అభిమానుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విద్యుత్ ప్రభ దగ్గరికి వెళ్లి వరికూటి నాగరాజు జనసైనికులను ఉద్దేశించి మన పార్టీ యొక్క సిద్ధాంతాలను, పవన్ కళ్యాణ్ ఆశయాల గురించి మాట్లాడారు మరియు రానున్న ఎన్నికలలో మన జనసేన, టిడిపి కూటమికి మద్దతు తెలిపి గెలిపించవలసిందిగా కోరారు. అలాగే మన కూటమి అధికారంలోకి వస్తే రాష్ట్రంలో ప్రజారంజక పాలన ఉంటుందని, యువతకు ఉద్యోగ అవకాశాలు, రైతులకు మేలు కలిగే విధంగా ఉంటుందని ప్రతి ఒక్క రంగంలో అభివృద్ధి చేస్తామని మాట్లాడారు. అనంతరం రామ్ నగర్ లోని 50 కుటుంబాలను పార్టీ కండువా వేసి వరికూటి నాగరాజు పార్టీలో చేర్చుకున్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున జనసైనికులు, కార్యకర్తలు, నాయకులు మరియు తిరుణాలకు విచ్చేసిన భక్తులు పాల్గొన్నారు.









# చిరంజీవి జీవితం నేటి యువతకు స్ఫూర్తి దాయక గ్రంధం



శతఘ్ని న్యూస్: గుంటూరు: సినీపరిశ్రమలో ఎవరి అండదండలు లేకుండా స్వయంకృషితో అత్యున్నతస్థాయికి చేరుకున్న చిరంజీవి జీవితం నేటి యువతకు స్ఫూర్తి దాయక గ్రంధమని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. ప్రముఖ సినీనటులు చిరంజీవికి కేంద్ర ప్రభుత్వం దేశంలోనే రెండవ అత్యున్నత పురస్కారమైన పద్మ విభూషణ్ అవార్డ్ ప్రకటించడంపై ఆదివారం శ్రీనివాసరావుతోటలో కేక్ కట్ చేసి , బాణాసంచా కాలుస్తూ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ తెలుగుజాతి కీర్తిని ఖండంతరాలు దాటించిన నటుడు చిరంజీవని అన్నారు. చిరంజీవికి భారతరత్న రావాలని ఆ క్షణాల కోసం ప్రతీ తెలుగువాని హృదయం పరితపిస్తుందని ఆళ్ళ హరి అన్నారు. పత్తిపాడు నియోజకవర్గ సమన్వయకర్త కొర్రపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ చిరంజీవి ఏది అనుకున్నా సాధించే వరకు నిష్క్రమించని యోధుడని కొనియాడారు. చిరంజీవి కొన్ని తరాల వారికి ఆదర్శంగా నిలుస్తారన్నారు. చిరంజీవి తిరిగి రాజకీయాల్లోకి రావాలని కోరుకుంటున్నట్లు కొర్రపాటి నాగేశ్వరరావు తెలిపారు. జనసేన ఆంధ్ర విభాగ కో కన్వీనర్ వీరిశెట్టి సుబ్బారావు మాట్లాడుతూ తాను కష్టపడి సంపాదించుకున్న అవార్డును అభిమానులకు అంకితం చేయటం ఎంతో ముదావహం అన్నారు. కోట్లాదిమంది అభిమానుల్ని సేవా మార్గం వైపు నడిపిన ఓ మహోన్నత శిఖరం చిరంజీవని అన్నారు. నటనలోనే కాకుండా సంఘసేవలోనూ, గుప్త దానాల్లోనూ చిరంజీవిని మించిన వారు లేరని వీరిశెట్టి సుబ్బారావు కొనియాడారు. కార్యక్రమంలో రెల్లి యువ నేత సోమి ఉదయ్ కుమార్, సయ్యద్ షర్ఫుద్దీన్, షేక్ నాగూర్, రామిశెట్టి శ్రీనివాస్, కొలసాని బాలకృష్ణ, నండూరి స్వామి, కోలా మల్లి, స్టూడియో బాలాజీ, సుభాని, శెట్టి శ్రీను, అలా కాసులు, ఇల్లా శేషు, గోవింద్, ఇల్లా చిరంజీవి, నరసింహ, సుందరరావు, బద్రిశెట్టి రాంబాబు, అబోతు నాగేశ్వరరావు, ఫణి, తోట సాంబశివరావు, వీరిశెట్టి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# కొమరాడ జనసేన గ్రామశాఖ అధ్యక్షునిగా వలవల వెంకటేశ్వరావు




శతఘ్ని న్యూస్: రాజోలు నియోజకవర్గం: మామిడికుదురు మండలం, కొమరాడ గ్రామంలో మామిడికుదురు మండల ఉపాధ్యక్షులు దొడ్డ జైరామ్ అధ్యక్షతన జరిగిన జనసేన పార్టీ గ్రామసభ సమావేశంలో జనసేన పార్టీ కొమరాడ గ్రామశాఖ అధ్యక్షునిగా వలవల వెంకటేశ్వరావు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జనసేన–తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త గుండుబోగుల పెద్దకాపు గారు ముఖ్య అతిథిగా పాలొని గ్రామంలో రాబోయే రోజుల్లో ఉమ్మడి ప్రభుత్వం అధికారం చేపట్టే విధంగా ఎలా పనిచెయ్యాలో గ్రామ ప్రజలకు తెలియచేసారు. ఈ సందర్భంగా కొమరాడ గ్రామ ప్రజలు వలవల వెంకటేశ్వరావుకి శుభకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో అల్లు సురేష్, గోగి గోపి, బొంతు సుధాకర్, గుల్లిక గంగాదర్, పాలూరి పద్దరాజు, రుద్ర శ్రీను, ఏరుబండి బాబాలు, వలవల గంగాధర్, వలవల సత్యనారాయణ, తెలుగుదేశం పార్టీ నాయకులు వర్ధినేని బాబ్జీ మరియు జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 29 జనవరి 2024





## పోలవరం గ్రామంలో జనం కోసం పవన్ – పవన్ కోసం

శతఘ్ని న్యూస్: కాకినాడ రూరల్ నియోజకవర్గం రూరల్ మండలం పోలవరం గ్రామంలో జనం కోసం పవన్ – పవన్ కోసం మనం కార్యక్రమం ద్వారా ఉమ్మడి కార్యాచరణలో భాగంగా జనసేన నాయకులు పోలవరం గ్రామ అధ్యక్షులు దెయ్యాల హరిబాబు ఆధ్వర్యంలో ఇంటింటికి పాదయాత్ర చేస్తూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ఉన్న జనసేన పార్టీ పిఏసి సభ్యులు, కాకినాడ రూరల్ ఇంచార్జ్ పంతం నానాజీ, ఈ గ్రామంలో పంతం నానాజీకి స్థానిక ప్రజలు వారి సమస్యలను విన్నవించారు. మంచినీరు పైపు లైను పంటకలవలో నుండి రావడంతో కలుషితం అయిన నీరు వస్తోందని ఎమ్మెల్యేకి, సర్పంచ్ కి ఎన్ని సార్లు చెప్పిన పట్టించుకోలేదని, డ్రైనేజీ వ్యవస్థ బాగోలేదని, ఇళ్ల పట్టాలు మంజూరు చేసిన వాళ్ళ పేరులు జనసేన జండా పట్టుకున్నారని పట్టాలు నిలిపివేశారు అని, పంచాయతీ ఎన్నికల్లో ఏకగ్రీవం చేస్తే అభివృద్ధి పనులకు ప్రత్యేక నిధులు ఇస్తామని చెప్పి ఈనాటి వరకు ఏ పని చేయలేదు స్మశానంలో ఎటువంటి సౌకర్యాలు లేవని, ఎన్నికల సమయంలో తప్ప ఎమ్మెల్యే ఇప్పటి వరకు ఈ ప్రాంతానికి రాలేదు అని, వాటర్ ట్యాంక్ నిర్మిస్తామని చెప్పి నిర్మాణం చేయలేదు అని ఇలా అనేక సమస్యలు తెలిపారు. త్వరలోనే జనసేన, టీడీపీ ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం రాబోతోందని మీ సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పోలవరం యువత మరియు టీడీపీ నాయకులు రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.



## మంగళగిరిలో కాపు సంక్షేమ సేన కార్యకర్తల సమావేశం

శతఘ్ని న్యూస్: మంగళగిరిలో ఆదివారం కాపు సంక్షేమ సేన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశము మంగళగిరి కాపు సంక్షేమ సేన అధ్యక్షుడు తిరుమలశెట్టి కొండలరావు అధ్యర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి గుంటూరు జిల్లా కాపు సంక్షేమ సేన అధ్యక్షుడు బండికల్లు శ్యామ్ ప్రసాద్ హాజరైనారు. ఈ సందర్భంగా శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ త్వరలో ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయటం జరుగుతుంది, కనుక ఈ రెండు నెలలు మనమందరం పటిష్టంగా పనిచేసి జనసేన, తెలుగుదేశం పార్టీల ఉమ్మడి అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించుటకు విశేషంగా కృషి చేసి పవన్ కళ్యాణ్ కి బహుమతిగా ఇవ్వాలని శ్యామ్ ప్రసాద్ అన్నారు. రాజధానిలో రైతులకు జరిగిన అన్యాయాన్ని ప్రజలందరికీ తెలియజేస్తూ ప్రభుత్వ వైఫల్యాలను ఏండకడుతూ మన ఉమ్మడి మానిఫెస్ట్ విధివిధానాలను ప్రజలకు చేరువ అయ్యే విధంగా మన నాయకులు, కార్యకర్తలు సుశిక్షితులైన వుండాలని అయిన కోరడం జరిగింది. మన రాష్ట్ర అధ్యక్షులు చేగొండి హరిరామజోగయ్య ఆశయాలకు అనుగుణంగా పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కోసం ఉమ్మడి మానిఫెస్టోలోని విధివిధానాలను వారికి సవివరంగా తెలియజేసి మన పార్టీని విజయపథంలో నడిపించాలని అన్నారు. అనంతరం కాపు సంక్షేమ సేన మంగళగిరి నియోజకవర్గంలో నూతన నియామక పత్రాలను శ్యామ్ ప్రసాద్ అందజేసినారు. ఈ సందర్భంగా శ్యామ్ ప్రసాద్ ని మంగళగిరి కమిటీ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పు వెంకటరత్తయ్య, జనసేనపార్టీ ఐటి వింగ్ నాయకులు చవ్వాకుల కోటేశ్వరరావు, కాపు సంక్షేమ సేన జిల్లా కార్యదర్శి ప్రతివాద గంగాధరరావు, యూత్ వింగ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఓమ్ కోటేశ్వరరావు, కాపు సంక్షేమ సేన మంగళగిరి నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి కాపురౌతుర సుందరయ్య, మంగళగిరి పట్టణ కాపు సంక్షేమ సేన అధ్యక్షులు దుర్గారావు, మంగళగిరి రూరల్ మండల అధ్యక్షులు అప్పికట్ల నాగేశ్వరరావు, తాడేపల్లి అధ్యక్షులు పెద్దినేని వేణు, జనసేన నాయకులు చిట్టెం అవినాష్, పసుపులేటి శ్రీనివాసరావు, బాణాల నాగేశ్వరరావు, దాసరి వెంకటేశ్వరరావు, గంధం సుబ్బారావు, సోషల్ మీడియా అధ్యక్షులు గుర్రాల వేణు, మంగళగిరి మండల జనసేన పార్టీ అధ్యక్షులు సామన కోటేశ్వరరావు, మరియు కాపు పెద్దలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అభివృద్ధితో కూడిన సంక్షేమ పరిపాలన అందించడానికి జనసేన, టీడీపీ సిద్ధం

శతఘ్ని న్యూస్: వైజాగ్ నార్త్: పవన్ కళ్యాణ్ ఆశయాలు సిద్ధాంతాలు ఇంటింటికి తీసుకునే విధంగా జనంలోకి జనసేన కార్యక్రమం 50వ వార్డ్ లో సనపల శివ సాగర్ ఆధ్వర్యంలో సాయి నగర్ ఏరియాలో నిర్వహించడం జరిగింది. ప్రజా కంటక పాలనకి చరమ గీతం పాడటానికి కేవలం 70 రోజుల సమయం మాత్రమే వుంది. అభివృద్ధితో కూడిన సంక్షేమ సుపరిపాలన అందించడానికి జనసేన, టీడీపీ సంసిద్ధంగా వుంది అని, ఆశీర్వదించండి అని ఇంచార్జి ఉషా కిరణ్ మరియు సీనియర్ నాయకులు సంకు వెంకటేశ్వర రావులు అన్నారు. ఈ కార్యక్రమంలో నానాజీ, రామ్ నాయుడు, చక్రధర్, నాగమణి, అప్పారావు, శ్రీధర్, దివాకర్ అధిక సంఖ్యలో జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.




## ఎస్ కే ఆర్ పురంలో జనం కోసం జనసేన భవిష్యత్తు గ్యారెంటీ

శతఘ్ని న్యూస్: గంగాధర నెల్లూరు నియోజకవర్గం: పాలసముద్రం మండలం, ఎస్ కే ఆర్ పురం గ్రామపంచాయతీలో జనం కోసం జనసేన భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ఇన్చార్జ్ మరియు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ యుగంధర్ పొన్న హాజరయ్యారు. గ్రామంలో ఉన్న ప్రతీ ఇంటిని సందర్శించి, భవిష్యత్తు గ్యారెంటీ అంశాలను వివరించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జ్ మరియు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ యుగంధర్ పొన్న మాట్లాడుతూ జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ లో ఒక ఆశ్చర్యమైన ఆలోచన శక్తి ఉందని, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు లో ఒక అద్భుతమైన అనుభవం ఉందని కొనియాడారు. వారిద్దరి సమక్షంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభ్యున్నతి చెందడం ఖాయమని తెలిపారు. ఈ రాష్ట్రానికి, ఈ నియోజకవర్గానికి జనసేన తెలుగుదేశం పార్టీ ఆవశ్యకమని తెలియజేశారు. ఒకసారి అవకాశం ఇవ్వండని, తర్వాత కాలంలో రాయల పాలన తీసుకొస్తామని హామీ ఇచ్చారు. బాలసముద్రం మండలాన్ని మరో వేటికన్ సిటీ చేస్తామని, డిగ్రీ కాలేజ్, స్పోర్ట్స్ అకాడమీ, తీసుకొస్తామని హామీ ఇచ్చారు. గతంలో రోడ్ల సమస్యల మీద, హంశాపురం నుండి టీవీఎన్ఆర్ పురం వరకు అడుగు మార్గం ఉన్న రోడ్డు కోసం ఆవరణ నిరాహార దీక్ష చేశామని, ఆ మీదటే ఇటీవల కాలంలో పాలసముద్రం మండలముతో పాటు, మిగతా ఐదు మండలాల్లో కూడా రోడ్లు వేశారని తెలిపారు. వన దుర్గాపురం నుండి పాలసముద్ర వరకు చక్కటి రోడ్డు నిర్మాణం కొరకు గతంలో నిరసన దీక్ష చేశామన్నారు. కానీ ప్రస్తుతం మంచి రోడ్డు నిర్మాణం చేయడం జరిగిందని తెలిపారు. రానున్న 2024 ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ చంద్రబాబులు ఒక స్థిరమైన మనసుతో, సంకల్పంతో, సాహసోపేతమైన ఒడంబడిక ద్వారా రాష్ట్రంలో సంపద సృష్టించి సంక్షేమ ఫలాలు అందించటానికి నడుం బిగించి ఉన్నారని, వారి ఇరువురికి మాత్రమే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయటం సాధ్యమని, ఉపముఖ్యమంత్రి నారాయణస్వామిని ఇంటికి సాగనంపడం ధ్యేయమని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలసముద్రం మండల అధ్యక్షులు లతీష్, ఉపాధ్యక్షులు వాసు నాయుడు, నియోజకవర్గ యువజన కార్యదర్శి కోదండన్, బాలసముద్రం మండల ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, బాలకృష్ణాపురం పంచాయతీ అధ్యక్షులు పాల్ రాజ్, కార్యదర్శి రమేష్ మదన్, జనసేన నాయకులు ముత్తు కుమార్, జాఫర్, ఢిల్లీ, అయ్యప్ప, అరుణ్, శేఖర్, విజయ్, పాండియన్, శశి, సాయికుమార్, ఆది, పాలసముద్రం తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు సాంబశివన్, కార్వేటినగరం మండల అధ్యక్షులు శోభన్ బాబు, కార్వేటి నగర్ మండల బూత్ కన్వీనర్ సురేష్ రెడ్డి, నియోజకవర్గ కోఆర్డినేటర్ చంద్రమౌళి, నియోజకవర్గ యువజన ప్రధాన కార్యదర్శి వెంకటేష్, నియోజకవర్గ యువజన కార్యదర్శి అన్నమలై, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, కార్వేటి నగర్ మండల ప్రధాన కార్యదర్శి రుద్ర, వెదురుకుప్పం మండల ఉపాధ్యక్షులు మునిరత్నంశెట్టి, నియోజకవర్గ బూత్ కన్వీనర్ యతీశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 29 జనవరి 2024







## పవన్ కళ్యాణ్ చెప్పిన వారికే పని చేద్దాం: బొర్రా



శతఘ్ని న్యూస్: సత్తెనపల్లి నియోజకవర్గం: సమన్వయకర్త బొర్రా వెంకట అప్పారావు హాట్ కామెంట్స్ చేసారు. ఆదివారం ఆన మీడియా ముఖంగా మాట్లాడుతూ పొత్తులో భాగంగా మంగళగిరిలో చెప్పాడు రెండువాళ్ళు ప్రకటించారు కాబట్టి రెండు మనం ప్రకటించామనీ, అలానే రేపు రాబోయే రోజుల్లో కూడా చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ కలిసి కూర్చొని ఒక టేబుల్ లో కూర్చొని అభ్యర్థుల్ని ప్రకటిస్తేనే వాళ్ళని ఉమ్మడి అభ్యర్థులుగా భావించి వాళ్ళని భుజాన ఎత్తుకొని గెలిపిస్తాం. కానీ అలాంటిది లేకుండా మాకు ఎవరో చెప్పారు మీ జెండాలు మోయండి, ఎత్తండి అంటే మనకు అవసరం లేదు. మాకు ఏదైనా పవన్ కళ్యాణ్ చెప్పాలి దానికి మేము కట్టుబడి ఉంటాం. ఆ పార్టీలో ముఖ్యమైన వాళ్ళు చెత చెప్పంచుకొని చేయమంటే కుదరదు. పవన్ కళ్యాణ్ నిర్ణయం చేసే వరకు, ప్రకటించే వరకూ మన పని మనదే, మన జెండా నిలబెట్టుకోవాలి. మన పార్టీ కోసం పనిచేయాలి మన పార్టీ నిలబెట్టుకోవాలి దాన్ని అందరు దయచేసి అర్ధం చేసుకుని మన పార్టీ కోసం మన పని చేద్దాం. పవన్ కళ్యాణ్ ఏ పని చెప్తే ఆ పని చేద్దాం, ఎవరికి ఓటు వేయమంటే వారికి చేద్దాం. అప్పటి వరకు ప్రతి గ్రామంలో కూడా ప్రతి వార్డులో కూడా తిరిగి జనసేన పార్టీని అన్నయ్య చెప్పినట్లు ఒకటిలో మూడు వంతు కావాలి మన జనసేనకు కావాలి. అన్నింటిలో కావాలి గ్రామానికి ఎంపిటిసి ఉంటారు. జడ్పిటిసి ఉంటారు మన పార్టీ మనకు గొప్ప మన పార్టీ జెండా మనదే. పవన్ కళ్యాణ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలి. పవన్ కళ్యాణ్ కి ముఖ్యమంత్రి హోదా ఇప్పించాలి. మనం అందరం కష్టపడి పనిచేసి ఆయనకు ముఖ్యమంత్రి హోదా ఇప్పించాలి. అదే మన ఆయనకు ఇచ్చే అవార్డు అని మీ అందరికి తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్న అందరికి ధన్యవాదాలు.

## యువతకు స్ఫూర్తి ప్రదాత పద్మవిభూషణ్ చిరంజీవి: బొర్రా

శతఘ్ని న్యూస్: సత్తెనపల్లి: నేటి యువతకు స్ఫూర్తి ప్రదాత పద్మవిభూషణ్ చిరంజీవి అని సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త బొర్ర వెంకట అప్పారావు అన్నారు. చిరంజీవికి వచ్చిన అవార్డుని పురస్కరించుకొని పార్టీ కార్యాలయం వద్ద టపాసులు పేల్చి కేక్ కట్ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిరంజీవి గారికి పద్మ విభూషణ్ ప్రకటించడం పట్ల భారత ప్రభుత్వానికి బిజెపి పార్టీకి ధన్యవాదాలు. రాబోయే రోజుల్లో భారతరత్న తీసుకోవాలని కోరుకుంటున్నాం. రక్తదానం, నేత్రదానం, పకృతి వైపరీత్యాలు జరిగిన అనేక సేవా కార్యక్రమాలు చేసిన వ్యక్తి చిరంజీవి. కరోనాకాలంలో ఆక్సిజన్ సెంటర్లు ప్రజలకు అందేలా చేశారు. స్ఫూర్తి ప్రదాత, సామాన్యుడి నుండి అసమాన్యుడిగా ఎదిగిన వ్యక్తి చిరంజీవి. చిరంజీవి అభిమానిగా చెప్పుకోవడానికి గర్వపడతాను. ఆయన స్ఫూర్తితోనే నేను ఈ స్థాయికి వచ్చానన్న బొర్రా. చిరంజీవి ఆదర్శప్రాయుడు. స్వయంకృషితో ఉన్నత శిఖరాలు అధిరోహించాడు. యువతకు స్ఫూర్తి ప్రదాత చిరంజీవి. ఆయన ఆదర్శంతోనే అనేక సేవా కార్యక్రమాలు చేశాను. 16 సార్లు రక్తదానం చేశాను, నేత్రదానం కూడా ఒప్పుకున్నాను. మెగా ఫ్యామిలీ కుటుంబానికి అండదండగా ఉంటాము. ఆ కుటుంబంతోనే ఉంటాము. మెగా ఫ్యామిలీతో ఉన్నందుకే సత్తెనపల్లి జనసేన సీటు కావాలని అడుగుతున్నాను. ఉన్నా పోయిన మెగా ఫ్యామిలీతోనే మెగా ఫ్యామిలీ ఈ రాష్ట్రాన్ని పరిపాలించాలి. మెగా ఫ్యామిలీకి తప్ప ఎవరికి తల వంచం. పొత్తు ప్రకంటించే వరకు మన పని మనదే అన్న పవన్. ఎమ్మెల్యే 1/3 కావాలి అన్న పవన్ కళ్యాణ్. పవన్ కు ముఖ్యమంత్రి హోదా ఇప్పించాలి. వెంకయ్య నాయుడుకు పద్మ విభూషణ్ రావడం అతను తెలుగు వ్యక్తి, మాజీ ఉపరాష్ట్రపతిగా చేసిన ఆయనకు కూడా శుభాకాంక్షలు తెలియజేస్తూన్నము. అలాగే పురస్కార గ్రహితలందరికి శుభాకాంక్షలు తెలియజేసిన సత్తెనపల్లి జనసేనాని బొర్రా.



## శతఘ్ని న్యూస్ క్యాలెండర్ ఆవిష్కరించిన బొర్రా

శతఘ్ని న్యూస్: సత్తెనపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీకి సంబంధించిన సమాచారాలను ఎప్పటికప్పుడు ప్రజల ముందు ఉంచే శతఘ్ని న్యూస్ రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్లను ఆదివారం సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త బొర్రా వెంకట అప్పారావు చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శతఘ్ని న్యూస్ టీమ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ జనసేన పార్టీ పట్ల వారికి ఉన్న నిబద్ధత పట్టుదల చాలా విలువైనవి అని కొనియాడారు. జనసేన పార్టీకి సంబంధించిన పార్టీ కార్యక్రమాలను గ్రామస్థాయి నుండి ప్రజలకు అందజేస్తున్నారని అలాగే వారి యూట్యూబ్ ఛానల్ కూడా ప్రజలకు అన్ని కార్యక్రమాలను అందుబాటులో తీసుకువచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిశెట్టి వెంకట సాంబశివరావు, సత్తెనపల్లి ఏడో వార్డు కౌన్సిలర్ రంగిశెట్టి సుమన్, ప్రోగ్రామింగ్ కమిటీ సభ్యులు బత్తుల కేశవ, సత్తెనపల్లి మండల అధ్యక్షులు నాదెండ్ల నాగేశ్వరరావు, నకరికల్లు మండల అధ్యక్షురాలు తాడువాయి లక్ష్మి శ్రీనివాస్, ముప్పాళ్ళ మండల అధ్యక్షులు సిరిగిరి పవన్ కుమార్, దార్ల శ్రీను, అంపిరియాని రాజశేఖర్, రామిశెట్టి శ్రీను, నామాల పుష్ప, గట్టు శ్రీదేవి, చిలకాపూర్ణ, షేక్ ఖాసిం, షేక్ రఫీ, జనసైనికులు, వీర మహిళలు, మెగా అభిమానులు పాల్గొన్నారు.








## జనసేన పార్టీలో చేరిన షేక్ కన్నా



శతఘ్ని న్యూస్: సత్తెనపల్లి నియోజకవర్గం: సత్తెనపల్లి మండలం ధూళిపాళ్ళ గ్రామానికి చెందిన షేక్ కన్నా ఆదివారం సత్తెనపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో నాదెండ్ల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జనసేన పార్టీ చేరగా సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త బొర్రా వెంకట అప్పారావు చేతుల మీదుగా జనసేన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు, ఉపాధ్యక్షులు మండలం మైనారిటీ ఉపాధ్యక్షులు జనసైనికులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
SRI TV
సోమవారం, 29 జనవరి 2024




# వైసిపి పాలనలో అన్ని వర్గాలకి అన్యాయమే: కోన తాతారావు



**గాజువాక నియోజకవర్గం ఇంచార్జి కోన తాతారావు ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ**


శతఘ్ని న్యూస్: గాజువాక నియోజకవర్గం: ఇంచార్జి కోన తాతారావు ఆధ్వర్యంలో ఆదివారం భారీ బైక్ ర్యాలీ నిర్హించడం జరిగింది. ఈ సందర్భంగా కోన తాతారావు మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ ప్రైవేటికరణకు కేంద్రం ప్రయత్నం చేస్తుంటే.. అడ్డుకోవాల్సిన సీఎం జగన్ అడ్డుకొనే ప్రయత్నం చేయకుండా తన సొంత ప్రయోజనాలకు కేంద్ర ప్రభుత్వంకు వత్తాసు పలుకుతున్నాడు. ప్రైవేటికరణ ముసుగులో స్టీల్ ప్లాంట్ మిగులు భూములు ఆదానికి ఇచ్చేందుకు జగన్ కృషి చేయటం. గంగవరం పోర్టు ప్రభుత్వ రంగంలో వుంటే ఉపాధి వస్తుందని మత్సకారులు, ఉక్కు నిర్వాసితులు భూములిస్తే.. 2400 కోట్లు రూపాయలు విలువ చేసే పోర్టును, ప్రభుత్వం ఆస్తులను కేవలం 560 కోట్లకు అమ్మేసి వేల కోట్లు తన జేబులో వేసుకోవటం ఉపాధికొరకు రాష్ట్ర నలుమూలల నుంచి గాజువాక వచ్చి అద్దె ఇళ్లలోను, కొండల మీద షెడ్డులలోని దశాబ్దాలు తరబడి మగ్గిపోతుంటే వైసిపి ప్రభుత్వం వారికి 100 గజాలు స్థలం ఇవ్వటానికి చేతులు రావు.. కానీ వైసిపి పెద్దలు, అనుసరులకు ఎకరాలల్లో అప్పనంగా కేటాయయించటమో లేక ఆక్రమించటానికి సహకరించటాన్ని నిరసిస్తూ వైసిపి పాలనలో కొత్తగా ఒక్క పరిశ్రమ రాక పారిశ్రామిక ప్రాంతములో ఉన్న యువత నిరుద్యోగంతో వలస పోవటం లాంటి సమస్యలపై స్పందిస్తూ.. ఈ రోజు భారీ బైక్ ర్యాలీ ద్వారా ప్రజలు వద్దకు జనసేన శ్రేణులు వెళ్ళటం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ నాయుకులు గడసాల అప్పారావు, దల్లి గోవిందరెడ్డి, తిప్పల వెంకటరమణారెడ్డి, వివిధ వార్డుల అధ్యక్షులు కరణం కనకారావు, కోన చిన అప్పారావు, ముమ్మన మురళి, రౌతు గోవింద రావు,లంకల మురళీ దేవి, గొలగాని గోపీచంద్, పోలరౌత్ వెంకటరమణ, చోడిపిల్లి ముసలయ్య, సంద్రాన భాస్కర్, మాకా శాలిని, జ్యోతి రెడ్డి, కాద శ్రీను, మెడిశెట్టి విజయ్, గవర సోమశేఖర్, చైతన్య, బలిరెడ్డి నాగేశ్వరావు, దుల్ల రామనాయుడు, సిరిసపల్లి కనకరాజు, చందక చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.





## జనసేన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఇమ్మడి కాశీనాథ్

శతఘ్ని న్యూస్: మార్కాపురం: ప్రకాశం జిల్లా, మార్కాపురం పట్టణం 18వ బ్లాక్ నందు జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంఛార్జ్ ఇమ్మడి కాశీనాథ్ అనంతరం ఇమ్మడి కాశీనాథ్ 18వ బ్లాక్ నందు శ్రీ సీతా రాముల వారి దేవస్థానంలో ప్రత్యేక పూజలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రెటరీ ఎన్. వి. సురేష్, మార్కాపురం జనసేన నాయకులు విజయరావు నరసింహ రావు, ఈర్నపాటి సుబ్బారావు, కురుకుంద అల్లురయ్య, జీవన్, నక్క రమణ, నక్క కొండలు, మట్టం లక్ష్మణ్, కంభం రామయ్య, నాగేంద్ర బాబు, నాయుడు, శివ, మరియు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.



## జనసేన జెండాను ఆవిష్కరించిన బాబు పాలూరు



శతఘ్ని న్యూస్: కురుపాం నియోజకవర్గం: కొమరాడ మండలం, రాజ్యలక్ష్మిపురం గ్రామం జనసైనికుల ఆధ్వర్యంలో జనసేన పార్టీ జెండాను ఆవిష్కరించిన జనసేన పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి బాబు పాలూరు, తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంటరీ ఉపాధ్యక్షులు నంగిరెడ్డి మధుసూదనరావు, జనసేన పార్టీ కురుపాం నియోజకవర్గం కోర్డినేటర్ కద్రక మల్లేశ్వరరావు మరియు జనసేన, తెదేపా నాయకులు.

## ముత్తా శశిధర్ నాయకత్వంలో యుద్ధానికి మేము సిద్ధం కార్యక్రమం


శతఘ్ని న్యూస్: కాకినాడ సిటిలో జనసేన పార్టీ పి.ఏ.సిస్ సభ్యులు మరియు కాకినాడ సిటి ఇంచార్జ్ ముత్తా శశిధర్ నాయకత్వంలో యుద్ధానికి మేము సిద్ధం అనే కార్యక్రమం స్థానిక ఏటిమొగ ప్రాంతంలో బర్రె అప్పారావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముత్తా శశిధర్ మాట్లాడుతూ నోటికి వచ్చిన మాటలతో వాగ్దానాలు చేసి అధికారం చేపట్టిన ఈ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీరా అధికారంలో చేసిన వచ్చాకా వాగ్ధానాలను తుంగలోకి తొక్కి ప్రజా వ్యతిరేక పాలన చేసి ఇప్పుడు కొత్తగా మేము సిద్ధం అని సభలు పెట్టడం చాలా హాస్యాస్పదంగా ఉందని అంటూ తన మాటల్లోనే తన ఓటమిని జగన్మోహన రెడ్డి ఒప్పేసుకున్నాడని వ్యాఖ్యానించారు. ఇప్పుడు కొత్తగా కులగణన అని అంటూ కొత్త కుయుక్తులు, పన్నాగాలు పన్నడానికి ప్రయత్నాలు ఈ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తెరలేపుతున్నాడనీ జనసేన పార్టీ వీటన్నింటినీ ఎదుర్కొనడానికి సిద్ధం అని తెలియచేస్తున్నామని అంటూ అంబేద్కర్ రాజ్యాంగాన్ని పునరుద్ధరించడానికి యుద్ధానికి మేము సిద్ధం", "భయం-కబ్జాలు లేని కాకినాడ కోసం యుద్ధానికి మేము సిద్ధం" , మన బంగారు భవిష్యత్ కోసం – శాంతి భద్రతల కోసం యుద్ధానికి మేము సిద్ధం" అని నినందించారు. దుర్మార్గపాలనతో, అణిచివేత చర్యలతో, అవినీతితో ఈ ఐదుఏండ్లు పాలన చేసి అసలు ఏమొఖం పెట్టుకుని వై.సి.పి పార్టీ ప్రజలవద్దకి ఓటు వేయమని వస్తుందో చెప్పాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలకుండా జనసేన పార్టీ, తెలుగుదేశం పార్టీలు ఉమ్మడిగా వస్తున్నామనీ వై.సి.పి దౌర్జన్యాలకి చరమగీతం పాడి కొత్త ప్రజాసంక్షేమ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని తెలియచేసారు. రాబోయే ఎన్నికల యుద్ధానికి సిద్ధమని ప్రజలే న్యాయ నిర్ణేతలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాసిరెడ్డి శివ, జిల్లా కార్యదర్శి అట్ల సత్యనారాయణ, జనసేన నాయకులు దుగ్గన బాబ్జి, ఆకుల శ్రీను, మద్దు విజయ్, అగ్రహారం సతీష్, శ్రీరాం చక్రవర్తి, గోవిందరావు, వాసంశెట్టి శ్రీను, మోహన్, లోవరాజు తదితరులు పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 29 జనవరి 2024




## ప్రజా సమస్యలపై జనసేన పోరుబాట పాదయాత్ర





శతఘ్ని న్యూస్: ఏలూరు: పరిపాలన చేతకాని జగన్ మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని ఏలూరు జనసేన పార్టీ ఇన్చార్జి రెడ్డి అప్పలనాయుడు విమర్శించారు. ప్రజా సమస్యలపై జనసేన పోరుబాటలో భాగంగా అశోక్ నగర్ లో ఆయన పర్యటిస్తూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తుగ్లక్ సైకో రెడ్డి పాలనకు రోజు దగ్గర పడ్డాయని అన్నారు. జగన్ రెడ్డి అవినీతి పాలనకు రాష్ట్ర ప్రజలంతా విసుగు చెంది ఉన్నారని, ఎప్పుడు ఎన్నికలు వస్తాయా వైసీపీ జగన్ రెడ్డిని ఏలూరులో ఆళ్ల నానిని ఇంటికి పంపెద్దామా అని ప్రజలంతా ఎదురు చూస్తున్నారు. రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్ర ప్రదేశ్ గా మార్చిన ఏకైక సీఎం జగన్ రెడ్డి అని ఎద్దేవ చేశారు. ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి చెందాలి అంటే జనసేన పార్టీ అధికారంలోకి రావలసిన అవసరం ఎంతైనా ఉందని, రానున్న ఎన్నికల్లో జనసేన పార్టీ గెలుపు కోసం కార్యకర్తలంతా సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ డివిజన్లో అనేక రకాల సమస్యలు వలయంలా చుట్టుముట్టాయని, ఇన్ని సమస్యలు ఉన్నాయని తెలిసిన ప్రజా ప్రతినిధులు శాసనసభ్యులు ఏం చేస్తున్నారని నిలదీశారు. ఈ వైసీపీ ప్రభుత్వాన్ని పంపడానికి ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని దుష్ట సైకో పాలన పోవాలని ప్రజా పరిపాలన రావాలనే ప్రజలంతా కోరుతున్నారన్నారు. పవన్ కళ్యాణ్ గారు నడుం బిగించి జనసేన తెలుగుదేశం పార్టీల మధ్య ఐకమత్యం కోరుతున్నారన్నారు. జనసేన తెలుగుదేశం పార్టీల ఉమ్మడి ప్రభుత్వం రావాలని ప్రజలంతా ముక్తకంఠంతో ఉన్నారని, జనసేన తెలుగుదేశం పార్టీల ఉమ్మడి ప్రభుత్వం వస్తేనే మంచి పరిపాలన జరుగుతుందని ప్రజలంతా కోరుతున్నారు. ఎక్కడికి వెళ్ళినా వారు పడుతున్న సమస్యలను మాకు వివరిస్తునే ఉన్నారని, సమస్యలను పరిష్కరిస్తానన్న ఆళ్ళనాని రోజుకో అబద్ధం ఆడుతున్నారని, వారు ఇప్పటికైనా మేల్కొని ప్రజా సమస్యలను పరిష్కరించాలని ఏలూరు జనసేన పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈరోజున ఈ పాదయాత్రను ఇంత ఘనంగా నిర్వహించిన ప్రేమ్ కుమార్ గారికి, మోహన్ రావుకి, సుధాకర్ గారికి డివిజన్ కమిటీ వారికి అభినందనలు తెలియజేస్తున్నామని అన్నారు. మేము ప్రశాంతంగా జనసేన పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తుంటే ప్రజల్లో వస్తున్న అనూహ్యమైన స్పందన చూసి ఓర్వలేక వైసీపీ ప్రతినిధులుగా అడ్డుకునేందుకు వచ్చిన పోలీసులు మా పార్టీ కార్యక్రమాలను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. శాసనసభ్యుడికి నిజంగా దమ్ముంటే ప్రజాక్షేత్రంలో తేల్చుకోవాలి కానీ పోలీసులను పెట్టి దౌర్జన్యం చేయడం సరైన విధానం కాదని రెడ్డి అప్పల నాయుడు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీనరేష్, లీగల్ సెల్ అధ్యక్షులు నిమ్మల జ్యోతి కుమార్, జిల్లా సంయుక్త కార్యదర్శి ఓబిలిశెట్టి శ్రావణ్ కుమార్ గుప్తా, నగర ఉపాధ్యక్షులు సుందరనీడి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి సరిది రాజేష్, కావూరి వాణిశ్రీ, పల్లి విజయ్, కార్యదర్శులు కందుకూరి ఈశ్వరరావు, బొత్స మధు, ఎట్రించి ధర్మేంద్ర, నాయకులు రెడ్డి గౌరీ శంకర్, బోండా రాము నాయుడు, వీరంకి పండు, జనసేన రవి, సోషల్ సర్వీస్ మురళి, వంశీ, దోసపర్తి రాజు, చిత్తరి శివ, నాగభూషణం, పైడి లక్ష్మణరావు, నూకల సాయి ప్రసాద్, బొద్దపు గోవింద్, బుద్ధా నాగేశ్వరరావు, సుందరనీడి శివ శంకర్, తోట దుర్గా ప్రసాద్, స్థానిక నాయకులు చిట్టి, శ్యామ్, సునిల్, చందు, ఖలీల్, ప్రవీణ్, తంబి, చిన్న చందు, సుబ్బు, రాజేష్, వీరమహిళలు కుర్మా సరళ, జొన్నలగడ్డ సుజాత, ప్రమీల రాణి, తుమ్మపాల ఉమాదుర్గ, దుర్గా బీబీ, పావని తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేట మండలంలో జనంలో జనసేన కార్యక్రమం



శతఘ్ని న్యూస్: ఉమ్మడి కడప జిల్లా, రాజంపేట నియోజకవర్గం: రాజంపేట మండలం లో ఆదివారం “జనంలో జనసేన” కార్యక్రమం బాలరాజు పల్లె, రోళ్లమడుగు, బుడుగుంట పల్లె, పెద్దూరు యస్. సి.కాలనిలలో జనసేన నాయకులు జనసైనికులు ఇంటింటికి ప్రచారం చేసి శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆశయాలను, జనసేన పార్టీ సిద్ధాంతాలను ఎన్నికల గుర్తు “గాజు గ్లాస్”ను వివరించి కరపత్రాలను పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజలు ఎదురుకుంటున్న సమస్యలను సేకరించి రానున్న ఉమ్మడి ప్రభుత్వంలో జనసేన పార్టీ ద్వారా పరిష్కారం చూపుతామని జనసేన నాయకులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు యల్లటూరు సుబ్బరాజు, కోలాటం హరికృష్ణ, అబ్బిగారి గోపాల్, కాసారపు నరేష్, బండ్ల నాగరాజు, పూల మురళి, మల్లెం శ్రీనాథ్, గురుప్రసాద్, బండ్ల సాయి కిరణ్, నాని, నరసింహ, చలపతి, సిద్దు, తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ యాక్టవిస్ట్ దూసర్లపూడి ధర్నాకి తలాటం సత్య సంఘీభావం



శతఘ్ని న్యూస్: కాకినాడ సిటి: జనసేన పార్టీ పి.ఏ.సి సభ్యులు మరియు కాకినాడ సిటి ఇంచార్జ్ ముత్తా శశిధర్ సూచనల మేరకు సోషల్ యాక్టవిస్ట్ దూసర్లపూడి రమణరాజు చేస్తున్న ధర్నాకి సంఘీభావం జిల్లా ప్రధాన కార్యదర్శి తలాటం సత్య తెలియచేసారు. ఈ సందర్భంగా సత్య దూసర్లపూడి రమణరాజుని కలిసి మాట్లాడుతూ ప్రజలకి తమ అసంతృప్తిని తెలిపే హక్కు రాజ్యాంగం కల్పించిందనీ, మరి ఆ నిరసించేది ఎక్కడో ఉంటే దానికి ప్రయోజనం ఏంటనీ అందువల్ల ఆ ధర్నా ప్రదేశాన్ని కలక్టరేటు వద్దకు మార్పు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అప్పుడే కదా అధికారులకి జరుగుతున్న అన్యాయం తెలిసి చక్కదిద్దే అవకాశం కలిగేది అని ప్రశ్నించారు. ద్వారంపూడి చేతిలో రాజారెడ్డి రాజ్యాంగంలో ఇలానే జరుగుతుందనీ, సామాన్యుడి కోసం చేస్తున్న ఈ యుద్ధానికి తమ పార్టీ సంపూర్ణ మద్దతుని దూసర్లపూడి రమణరాజుకి తెలియచేసారు. ఇలాంటి న్యాయమైన డిమాండ్ ని నెరవేరుస్తూ ధర్నాస్థలిని మార్చవలసిందిగా అధికారులని డిమాండ్ చేసారు.

## బల్లిపర్రు గ్రామ సచివాలయమా? వైసీపీ కార్యాలయమా?



శతఘ్ని న్యూస్: పెడన నియోజకవర్గం: గ్రామపంచాయతీ కార్యాలయాలను సచివాలయాలుగా మార్చడం ద్వారా బాపూజీ కలలు కన్న గ్రామ స్వరాజ్య వ్యవస్థకు తూట్లు పొడిచిన వైసిపి ప్రభుత్వం, గ్రామ సచివాలయాలను తమ సొంత పార్టీ కార్యాలయాలుగా మార్చడాన్ని జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని పెడన నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు ఎస్ వి బాబు మండిపడ్డారు. ఆదివారం ఎస్ వి బాబు మీడియా ముఖంగా మాట్లాడుతూ బల్లిపర్రు గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగిన వైసిపి పార్టీ సమావేశాన్ని బల్లిపర్రు గ్రామ ప్రజలు తీవ్రంగా తప్పుపడుతున్నారు. ఎమ్మెల్యే కాకముందే ప్రభుత్వ కార్యాలయాల్లో పార్టీ సమావేశాలు నిర్వహిస్తున్న ఉప్పల రాము పెడన ప్రజలకు ఎలాంటి సంకేతకాలిస్తున్నారో ఒకసారి అర్థం చేసుకోవాలి.గత నాలుగున్నర సంవత్సరాలుగా జగన్ రెడ్డి, వైసీపీ ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రాన్ని ఎంతగా సర్వనాశనం చేసిందో మనందరం చూసాం. మరో మారు మరింత నాశనం చేయడానికి జగన్ రెడ్డి సిద్ధం కావచ్చు. దానికి వైసిపి కార్యకర్తలు సంసిద్ధం కావచ్చు కానీ దుర్మార్గమైన వైసిపి పాలనను అంతమొందించడానికి ప్రజలు ఎప్పుడో సంసిద్ధం అయ్యారన్న విషయాన్ని వైసిపి నాయకులు గుర్తించాలి. పంచాయతీ అధికారుల వ్యవహార శైలి మార్చుకోవాలి. మనం ప్రభుత్వ అధికారులుగా ప్రజలకు సేవకులం, అధికార పార్టీ నాయకులకు బానిసలం కాదని గుర్తించాలి.

## ప్రజా సమస్యల పరిష్కారమే జనసేన లక్ష్యం: చిర్రి బాలరాజు



శతఘ్ని న్యూస్: పోలవరం: గత కొంతకాలం క్రితం అకాల వర్షాల వల్ల పోలవరం నియోజకవర్గంలో జీలుగుమిల్లి బుట్టాయిగూడెం మధ్య రహదారిలో ప్రమాదకరమైన గుంతలు ఏర్పడ్డాయి. మలుపుల వద్ద భారీగా తుక్కు పేరుకుపోవడం వల్ల నిత్యం ఎన్నో వాహనాలు ప్రయాణించే ఈ మార్గంలో భారీ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఎమ్మెల్యేకు, సంబంధిత అధికారులకు అధికార నాయకులకు ఎన్నిసార్లు చెప్పినప్పటికీ పట్టించుకోకపోవడం వల్ల పోలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి చిర్రి బాలరాజు తన సొంత ఖర్చుతో తుక్కు తొలగింపు పనులు, గుంతల పూడికలు చేయించారు. ప్రజల కష్టాన్ని తన కష్టంగా భావించి, ప్రజల సమస్యలు తీర్చడానికి అధికారంలో లేనప్పటికీ తాను ప్రజల సమస్యలపై పోరాడుతానని, ప్రజల సమస్యలు తీర్చడంలో తన వంతు బాధ్యతగా తన పాత్ర పోషిస్తానని అన్నారు. సమస్యలు ఎక్కడ ఉంటే అక్కడ జనసేన పార్టీ అక్కడికి వస్తుంది, సమస్య పరిష్కరిస్తుంది అన్నారు. అధికారం లేకుండానే ఇన్ని పనులు చేస్తే అధికారం ఇస్తే ఇంకెన్నో మంచి పనులు చేస్తారని అని ప్రజలు భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జీలుగుమిల్లి మండల కార్యదర్శి చిర్రి రాంపండు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 29 జనవరి 2024







## ఈసీయల్ ఫ్యాక్టరీ కాలుష్యం నుండి కాపాడండి – రాచగున్నేరి ప్రజలు

**ఏపీ నీడ్స్ పవన్ కళ్యాణ్ – జనసేన విజయ యాత్ర 46వ రోజు**

**46వ రోజు శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఇంటింటికీ ప్రచారం**

శతఘ్ని న్యూస్: శ్రీకాళహస్తి నియోజకవర్గం: శ్రీకాళహస్తి మండలం, చిన్న రాచ గన్నేరి గ్రామంలో ఇంటింటికీ ప్రచార కార్యక్రమం నిర్వహించిన నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి శ్రీమతి వినుత కోటా. బాణసంచా, పూల వర్షంతో జనసైనికులు ఘన స్వాగతం పలికారు. గ్రామంలో ప్రచారం నిర్వహించి ఉమ్మడి మినీ మానిఫెస్టోను ప్రజలకు వివరించడం జరిగింది. రాష్ట్రానికి పవన్ కళ్యాణ్ గారి నాయకత్వం అవశ్యకతను వివరించడం జరిగింది. మరియు ప్రజలకు ఈ వైసీపీ ప్రభుత్వం మరియు స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మదుసుధన్ రెడ్డి చేస్తున్న అవినీతి, అక్రమాలను, దోపిడీలను వివరించడం జరిగింది. రానున్న ఎన్నికల్లో జనసేన–టీడీపీ ఉమ్మడి ప్రభుత్వంను ఆశీర్వదించాలని, తద్వారా రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని కోరడం జరిగింది. గ్రామంలో ప్రధానంగా ఈసీయల్ ఫ్యాక్టరీ కాలుష్యం వల్ల తీవ్ర అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నట్లు, గ్రామంలో పశుసంపద అంతరిస్తుందని, స్ట్రీట్ లైట్లు లేవు, డ్రైనేజ్ కాలువల నిర్మాణం లేదని తెలిపారు. ప్రభుత్వం వచ్చిన 6 నెలల్లో సమస్యలు పరిష్కరిస్తామని వినుత ప్రజలకి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు దండి రాఘవయ్య, ఐటీ కోఆర్డినేటర్ కావలి శివకుమార్, జనసైనికులు అశోక్, దిలీప్, ముని బాబు, నాయకులు చెంచుముని, తోట గణేష్, పేట చంద్ర శేఖర్, రవి కుమార్ రెడ్డి, పేట చిరంజీవి, లక్ష్మి, రాజ్య లక్ష్మి, కవిత, సురేష్, రాజేష్, గురవయ్య, జ్యోతి రామ్, హేమంత్ గౌడ్, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## మీడియా ప్రతినిధులతో జనసేన ఆత్మీయ సమావేశం




శతఘ్ని న్యూస్: శ్రీకాళహస్తి నియోజకవర్గం: శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్చార్జి శ్రీమతి వినుత కోటా శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని మీడియా ప్రతినిధులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. స్థానిక శ్రీరామ్ నగర్ కాలనీ రోటరీ క్లబ్ నందు నియోజకవర్గంలోని అందరి మీడియా ప్రతినిధులను ఆహ్వానించి నియోజకవర్గ ప్రజల సమస్యలను, మీడియా సోదరులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించడం జరిగింది. జనసేన పార్టీ భాగస్వామ్యంతో ఏర్పడే ప్రభుత్వంలో మీడియా ప్రతినిధులకు పూర్తి స్థాయిలో స్వేచ్ఛ కల్పిస్తూ, అన్ని రకాలుగా అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. 1)గేటెడ్ కమ్యూనిటీ తరహాలో ఇళ్లు నిర్మించి ఇస్తామని, 2)మీడియా ప్రతినిధుల పిల్లల చదువులు కార్పొరేట్ స్థాయిలో ఉచితంగా అందిస్తామని. 3) ప్రతి మీడియా ప్రతినిది కుటుంబానికి ప్రభుత్వం తరపున కార్పొరేట్ స్థాయిలో 25 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్ కల్పిస్తామని. 4) నెలసరి నిత్యావసర వస్తువుల కొరకు ఫుడ్ కూపన్లు అందిస్తామని. 5) ప్రతి నెలా మీడియా సోదరులకు రవాణా సదుపాయం కోసం పెట్రోల్ ఎక్స్పెన్సేస్ ఇస్తామని 6) మీడియా ప్రతినిధుల ఇంట్లో చదువుకున్న యువతకి ఉచితంగా ట్రైనింగ్ ఇచ్చి ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. జనసేన పార్టీకి, పవన్ కళ్యాణ్ గారికి పూర్తిగా మద్దతు తెలిపి, ప్రజల గెలుపుకు పూర్తిగా సహకరించాలని ప్రతి ఒక్కరినీ కోరడం జరిగింది. సమావేశం అనంతరం వినుత గారు ప్రతి ఒక్కరికీ విందు భోజనంను స్వయంగా వడ్డించడం జరిగింది. అనంతరం జ్ఞాపికగా ప్రతి ఒక్కరికీ బహుమతులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల/ పట్టణ అధ్యక్షులు దండి రాఘవయ్య, తోట గణేష్, కిరణ్ కుమార్, పేట చంద్ర శేఖర్, చిన్నతోటి నాగరాజు, భాగ్య లక్ష్మి, నాయకులు రవి కుమార్ రెడ్డి, కావలి శివకుమార్, పేట చిరంజీవి, వాకాటి బాలాజీ, రాజేష్, సురేష్, లక్ష్మి, రాజ్య లక్ష్మి, కవిత, భాస్కర్ బాబు తదితరులు పాల్గొన్నారు.



## కాకినాడ రూరల్ జనసేనలో చేరికలు

శతఘ్ని న్యూస్: కాకినాడ రూరల్: కాకినాడ రూరల్ మండలం, తూరంగి గ్రామ తాపీ మేస్త్రీల సంఘ అధ్యక్షులు ముత్యం శ్రీనివాస్ నాయకత్వంలో రూరల్ మండల ఉపాధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు అద్దంకి వీరబాబు, పితాని శివతేజల ఆధ్వర్యంలో జనసేన పార్టీ రాష్ట్ర పీఏసీ సభ్యులు, కాకినాడ రూరల్ ఇంచార్జ్ పంతం నానాజీ సమక్షంలో సుమారు 15 మంది వివిధ మేస్త్రి సంఘాల ప్రతినిధులు జనసేన పార్టీలో చేరారు. వీరందరికి పార్టీ కండువాలు వేసి సాధారంగా ఆహ్వానం పలికారు.




## దేశానికే గొప్ప పౌరుడు చిరంజీవి: సుంకెట మహేష్



శతఘ్ని న్యూస్: భైంసా: జనసేన పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నాయకులు సుంకెట మహేష్ బాబు మెగా స్టార్ చిరంజీవికి పద్మ విభూషణ్ అవార్డు రావడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా అధినేత పవన్ కళ్యాణ్ గారి అన్నయ్య మాత్రమే కాదు యావత్ దేశానికి ఆయన అన్నయ్యగా, అభిమానిగా ఇండియన్ సినిమాకు, సమాజానికి కరోనా సమయంలో ప్రజలకు ఆక్సిజన్, రక్తదానం బ్లడ్ బ్యాంక్ ద్వారా మీరు చేసిన సేవ ఎంతో మంది అభిమానులకు స్ఫూర్తినివ్వడంలో కీలక పాత్ర పోషించింది. పద్మ విభూషణ్ మీకు ఎంతో గౌరవాన్ని కల్పించింది. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియ చేస్తున్నాం. అవార్డు ప్రకటించిన భారత ప్రభుత్వానికి, ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

## ప్రజా సమస్యల పరిష్కారమే జనసేన అజెండా

శతఘ్ని న్యూస్: రాజంపేట: ప్రజాసమస్యల పరిష్కారమే జనసేన పార్టీ అజెండా అని రాజంపేట జనసేన నేత యల్లటూరు శ్రీనివాస రాజు అన్నారు. ఆదివారం ఉమ్మడి కడప జిల్లా రాజంపేట నియోజకవర్గం నందలూరు మండలంలో “జనంలో జనసేన” కార్యక్రమంలో ఆయన పాల్గొని ఆడపూరు గ్రామ పంచాయతీలో ఇంటి ఇంటికి పవన్ కళ్యాణ్ ఆశయాలను, జనసేన పార్టీ మేనిఫెస్టోని పూర్తిగా వివరించి కరపత్రాలను పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజలు ఎదురుకుంటున్న సమస్యలను సేకరించి రానున్న ఉమ్మడి ప్రభుత్వంలో జనసేన పార్టీ ద్వారా పరిష్కారం చూపుతామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మాజీ జెడ్పీటీసి యల్లటూరు శివరామరాజు, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, మాజీ జెడ్పీటీసి షబ్బీర్ అహ్మద్, ఆకుల చలపతి, గురివిగారి వాసు, భారతాల ప్రశాంత్, అజయ్, కార్తిక్, జగదీస్, రెడ్డయ్య, ప్రవీణ్, బాబి, హరిబాబు, వెంకటసుబ్బయ్య, సునీల్, విష్ణు, హరి బాబు, సునీల్, హరి, సుదీర్, బాలాజి, సాయి శ్రీనివాస్, తిప్పాయపల్లి ప్రశాంత్, మంటి సుబ్బు, వెలకచెర్ల హరి బాబు, పోకూరి మల్లికార్జున, పైడికొండ్ల సునీల్, మహేష్, కివిటీ, సాయి, భత్యాల వినయ్, నందు, కరీముల్లా, భారతాల బాలాజీ, పోకూరి మనోహర్, అల్లిశెట్టి కిరీటి, నరేంద్ర, హరి, అమర్, చందు, మధు, కళ్యాణ్, సాయి, మొహమ్మద్, వాహబ్, కరీముల్లా, వర్ల కార్తీక్, శ్రీకాంత్, మహి, హరికృష్ణ మొదలగు జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
SRI TV
సోమవారం, 29 జనవరి 2024




## జనసేన – గ్రామబాట



శతఘ్ని న్యూస్: పార్వతీపురం నియోజకవర్గం, గోపాలపురం గ్రామంలో జనసేన పార్టీ కార్యక్రమాలు నిర్వహణ జిల్లా కార్యదర్శి చిట్లి గణేష్ మరియు గోపాలపురం జనసైనికుల ఆధ్వర్యంలో నిర్వహించిన "జనసేన – గ్రామబాట" కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి బాబు పాలూరు మరియు పార్వతీపురం నియోజకవర్గ జనసేన–టిడిపి పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ ఆదాడ మోహన్ పాల్గొని గోపాలపురం గ్రామ ప్రజలతో మమేకమై రాబోయే జనసేన – తెదేపా ప్రభుత్వం చెయ్యబోయే పలు మంచి కార్యక్రమాల గురించి వివరించారు. అలాగే పలు పార్టీల నుంచి 25 కుటుంబాలను జనసేన కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం మండల అధ్యక్షురాలు ఆగూరు మణి, బలిజిపేట మండల అధ్యక్షులు బంకురు పోలినాయుడు, బొబ్బిలి మండల అధ్యక్షులు సంచాన గంగాధర్, పార్వతీపురం నాయకులు కాతా విశ్వేశ్వరరావు, రాజాన రాంబాబు, గొర్లి చంటి, కర్రి మణికంఠ, రెడ్డి కరుణ, నాని, ప్రవీణ్, సీతానగరం మండల నాయకులు పోతల శివశంకర్, బొండాడ గణేష్, వెంకట రమణ, విజయనగరం జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి గార గౌరీ శంకర్, బొబ్బిలి నాయకులు యందవ సత్య, చీమల సతీష్ తదితర జనసేన నాయకులు మరియు గోపాలపురం తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఉప్ప గ్రామంలో జనసేన పార్టీ ఆత్మీయ సమావేశం

శతఘ్ని న్యూస్: అల్లూరి సీతారామరాజు జిల్లా, అరకు నియోజకవర్గం, హుకుంపేట మండలం, ఉప్ప గ్రామంలో రాంబాబు సురకత్తి, దుద్దు శోభన్ బాబు ఆద్వర్యంలో మండల ముఖ్యనాయకుల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడమైనది. ముఖ్య అథిదిగా జనసేన పార్టీ మండల అధ్యక్షులు బలిజ కోటేశ్వరరావు పడాల్ హాజరయ్యారు. కోటేశ్వరరావు పడాల్ మాట్లాడుతూ అధికార పార్టీ చేస్తున్న ధాష్టికాలను ఎండగట్టారు. యువతకు ఉద్యోగ క్యాలెండర్ లేదు, రైతులకు గిట్టుబాటు ధర లేదు, పంచాయతీ నిధులు దారి మళ్ళించారు. సరైన మౌళిక సదుపాయాలు లేవని దుయ్యబట్టారు. రాబోయేది జనసేన, తెలుగుదేశం పార్టీ ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడుతుందని దీనికి ప్రతి జనసైనికుడు శక్తి వంచనలేకుండా పనిచేయాలని పిలుపునిచ్చారు. పధ్నాలుగు మందితో మండల కమిటీ నియమించడమైనది."గ్రామ –బాట"పేరుతో ప్రతి గ్రామంలో పర్యాటించాలని కమిటీ తీర్మాణించింది. ఆత్మీయసమావేశంలో సింబోయి పరశురాం, మజ్జి క్రిష్ణంరాజు, రాప బుద్దు, జన్ని లింగన్న, జన్ని సతీష్, శరభ ప్రసాద్, ఉబ్బేటి శ్రావణ్ కుమార్, శోభ రాంబాబు దొర, డుంబేరి చిరంజీవి, కిల్లో రమేష్, ఉబ్బేటి లోకేష్ పాల్గొన్నారు.



## టౌన్ బ్యాంక్ సర్కిల్ మరియు బర్మా వీధిలో ప్రతి ఇంటికి జనసేన



శతఘ్ని న్యూస్: మదనపల్లి నియోజకవర్గం టౌన్ బ్యాంక్ సర్కిల్ మరియు బర్మా వీధిలో ప్రతి ఇంటికి జనసేన కార్యక్రమాన్ని మదనపల్లి జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయ ఆధ్వర్యంలో 48వ రోజు చేయడం జరిగింది. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజాధనాన్ని తన స్వలాభం కోసం అదేవిధంగా తన ఫోటోలతో పబ్లిసిటీ చేసుకోవడం దుర్వినియోగం చేస్తున్నారు తప్ప ప్రజలకు ఎటువంటి ఉపయోగకరమైన కార్యక్రమాలు చేయడం లేదని, అలాగే జగన్ సార్ తాగి పోరా అని రాష్ట్రంలో ఉన్న సొమ్ము అంతా సారా ద్వారా ఖజానా నింపుకుంటున్న తప్ప ప్రజల ఆరోగ్యం పైన ఎటువంటి దృష్టి పెట్టలేదని రాబోయే 2024 సర్వత్రిక ఎన్నికల్లో జనసేన–టిడిపి ఉమ్మడి ప్రభుత్వం ద్వారా కచ్చితంగా ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు అందేలాగా మంచి పరిపాలన అందిస్తామని ఈ సందర్భంగా శ్రీరామ రామాంజనేయులు, దారం అనిత చెప్పారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి జనసేన పట్టణ అధ్యక్షులు నాయని జగదీష్, రిటైర్డ్ రెవెన్యూ ఆఫీసర్ గోపాల్, వీర మహిళలు రూప, పద్మావతి, ప్రభావతి మదనపల్లి జనసేన నాయకులు అశ్వత్, కుప్పాల శంకర, ధరణి, జనసేన సోను, సుప్రీం హర్ష, చంద్రశేఖర్, గంగాధర చంద్ర గణేష్, శేఖర్, బహదూర్ తదితరులు పాల్గొన్నారు.

## విలువలతో కూడుకున్న రాజకీయం



శతఘ్ని న్యూస్: నెల్లూరు: రా కదిలి రా నెల్లూరు కార్యక్రమానికి విచ్చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుని స్వాగతించేందుకు విచ్చేసిన నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి, వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు ఆనం వెంకటరమణారెడ్డి, నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, రంగమయూర్ రెడ్డి, పట్టాభి తదితరులతో జనసేన పార్టీ జాతీయ మీడియా ప్రతినిధి వేములపాటి అజయ్, జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, జిల్లా అధికార ప్రతినిధి కారంపూడి కృష్ణారెడ్డి, జనసేన నాయకుడు ఏటూరి రవి కుమార్, జనసేన సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ ఉయ్యాల ప్రవీణ్, లీగల్ సెల్ నెల్లూరు జిల్లా ఇంచార్జ్ చదలవాడ రాజేష్, జనసేన నాయకులు కాకు మురళి రెడ్డి మరియు ప్రశాంత్ గౌడ్.. అజయ్ గారికి ఆనంతో అనుబంధం.. విలువలతో కూడుకున్న రాజకీయానికి వీరు నిదర్శనం.

## మైలవరం నియోజకవర్గంలో మెగా అభిమానుల మెగా సంబరాలు



శతఘ్ని న్యూస్: మైలవరం: మెగాస్టార్ కొణిదల చిరంజీవికి పద్మవిభూషణ్ అవార్డు ప్రకటించిన సందర్భంగా ఆదివారం రంగా (విగ్రహం)బొమ్మ సెంటర్ నందు ఘనంగా కేక్ కటింగ్ కార్యక్రమాన్ని చిరంజీవి అభిమానులు మరియు కాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కేక్ కటింగ్–అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పార్టీలకు అతీతంగా వంగవీటి మోహన రంగా విగ్రహానికి మరియు మదర్ తెరిసా విగ్రహానికి పూల మాలలు వేసిన చిరంజీవి అభిమానులు, జనసేన మైలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ అక్కల గాంధీ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కటారి ఉమామహేశ్వరరావు, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ నాగులూరి ఆజాద్, కోఆపరేటివ్ సొసైటీ మాజీ అధ్యక్షులు నాగులురి దుర్గాప్రసాద్, జనసేన మండల అధ్యక్షులు బ్రహ్మయ్య, చిరంజీవి ఫ్యాన్స్ కరెడ్ల సీతయ్య, దద్దనాల శేషగిరిరావు, సాగా బుజ్జి, గంట రామ్మోహన్ రావు, గంట వాసు, గుర్రం వెంకటేశ్వరరావు, గోగులముడి సాంబిరెడ్డి, గజరాజు శ్రీనివాసరావు, లాలం నరేంద్ర, పసుపులేటి రాజేంద్ర, ఎర్రం శెట్టి క్రాంతి, మాదాసు సుబ్బారావు, కాంచన పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేసిన నారా లోకేష్



శతఘ్ని న్యూస్: మంగళగిరి నియోజకవర్గం: మంగళగిరిలో నారా లోకేష్ జన్మదిన సందర్భంగా తెలుగు యువత ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేసిన టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, రేపల్లేఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, వీరమహిళలు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కన్నాపై దాడిని ఖండించిన బొర్రా



శతఘ్ని న్యూస్: సత్తెనపల్లి నియోజకవర్గం ముప్పాళ్ళ మండలం తొండపి గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి కన్నా లక్ష్మీనారాయణ బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహిస్తుండగా. వైసిపికి సంబంధించిన వ్యక్తులు రాళ్ల దాడి చేయడం తీవ్రంగా ఖండిస్తున్నానని. ప్రజల మన్ననలు పొందలేక ఓడిపోతామని తెలిసి ఈ రకంగా దాడులకు దిగటం ప్రజలను భయభ్రాంతులకు గురి చేయటం దిగజారుడుతనానికి నిదర్శనం. జనసేన–తెలుగుదేశం ప్రభుత్వాన్ని అధికారంలోకి రాకుండా ఆపడం మీ తరం కాదు. ఇప్పటికైనా మీ అరాచకాలు దౌర్జన్యాలు ఆపకపోతే భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకుంటారని సత్తెనపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొర్రా వెంకట అప్పారావు అన్నారు.

# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

సోమవారం, 29 జనవరి 2024







## మొదటి రోజు పాదయాత్ర విజయవంతం

శతఘ్ని న్యూస్: ప్రకాశం జిల్లా, మార్కాపురం పట్టణం నందు వెలిగొండ ప్రాజెక్ట్ మరియు ప్రత్యేక జిల్లా కోసం జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంఛార్జ్ ఇమ్మడి కాశీనాధ్ తలపెట్టిన పాదయాత్ర మొదటి రోజు జనసంద్రంతో విజయవంతంగా సాగినది. ఈ పాదయాత్రకు జనసేన పార్టీ యర్రగొండపాలెం నియోజకవర్గ ఇంచార్జి పాకనాటి గౌతమ్, జనసేన రాష్ట్ర కార్యదర్శి పెదపూడి విజయ్ కుమార్, చీరాల నియోజకవర్గ జనసేన నాయకులు ఆమంచి స్వాములు, దర్శి నియోజకవర్గ ఇంఛార్జి బొటుకు రమేష్, జనసేన దర్శి నియోజకవర్గ నాయకులు గరికపాటి వెంకట్, జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి శాసనాల వీరబ్రహ్మం, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జున, తెలుగుదేశం పార్టీ మార్కాపురం పట్టణ అధ్యక్షులు డాక్టర్ మౌలాలి మద్దతు తెలిపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కాపురం తెలుగుదేశం పార్టీ నాయకులు, మార్కాపురం జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## స్థానికులకి ఇబ్బంది కలగకూడదు – స్థల యజమానికి ఇబ్బంది కలగకూడదు

శతఘ్ని న్యూస్: విజయవాడ: స్థానిక ఎమ్మెల్యే, కార్పొరేషన్ అధికారులు వెంటనే కలగజేసుకుని భవానిపురంలోని పోలీస్ కాలనీకి వెళ్లే రోడ్డు ప్రైవేట్ వ్యక్తులది కాబట్టి వారికి నష్టపరిహారం చెల్లించి, స్థలం కొనుగోలు చేసి కాలనీవాసులకి ఇబ్బంది కలగకుండా వెంటనే రోడ్ ఓపెన్ అయేలా చూడాలని జనసేన పార్టీ 42వ డివిజన్ అధ్యక్షురాలు తిరుపతి అనూష డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్ రెడ్డి, కందుల తిరుపతిరెడ్డి, సాంబశివరవ్, స్థానికులు పాల్గొన్నారు.





## అనంతపురం అర్బన్ లో మహిళలతో జనసేన మాట, మంతి

శతఘ్ని న్యూస్: అనంతపురం అర్బన్ నియోజకవర్గం: జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో–ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత మహిళలతో మాట మంతి కార్యక్రమంలో భాగంగా ఆదివారం అనంతపురం అర్బన్ నియోజకవర్గంలోని స్థానిక 22వ డివిజన్ బుడ్డప్ప నగర్ లో పర్యటించి మహిళలతో మమేకమై స్థానిక సమస్యలను తెలుసుకుని ఈ విధంగా మాట్లాడారు. అయ్యా అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మరో మారు అర్బన్ ప్రజలను మోసం చేయడానికే ఇంటింటికి వైఎస్సార్ సీపీ కార్యక్రమం చేస్తున్నావా ఏ ముఖం పెట్టుకొని నువ్వు ఇంటింటికి తిరుగుతున్నావని మేము అడుగుతున్నాము.. మేము జనసేన పార్టీ ఆధ్వర్యంలో మహిళలతో మాటమంతి కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి మహిళలను మీ సమస్యలు ఏమిటీ అని అడుగుతుంటే స్థానిక మహిళలు కన్నీటి పర్యంతం అవుతూ నీ అవినీతి అరాచకాల వల్ల నష్టపోయినవారే కనపడుతున్నారని నువ్వు అర్బన్ లో ఇప్పటివరకు పేదవారికి ఇల్లులు ఇంకా ఇవ్వలేదని గత ప్రభుత్వం నిర్మించిన టిడ్కో ఇళ్లను గాలికి వదిలేశారని వారికి సొంత ఇల్లు లేక బాడుగ ఇళ్లల్లో జీవనం సాగిస్తూ పెరిగిన విద్యుత్ చార్జీలతో బాడుగలకు సమానంగా విద్యుత్ బిల్లులు చెల్లిస్తున్నామని వాపోతున్నారని నిత్యవసర సరుకుల ధరలు కూడా ఆకాశాన్ని అంటాయని వీటికి తోడు చెత్త పన్ను మధ్యతరగతి ప్రజల ప్రాణాలు తీయడానికి విచ్చలవిడి మద్యం అమ్మకాలు యువతను తప్పదోవ పట్టించడానికి డ్రగ్స్ సరఫరా, నగరం మధ్యలో ఉన్న డంపింగ్ యార్డ్ వల్ల చుట్టుపక్కల ప్రజలు శ్వాసకోశ వ్యాధులతో ఇబ్బందులు పడుతుంటే ఇప్పటివరకు డంపింగ్ యార్డు తరలింపు ప్రక్రియే చేపట్టలేదని ఇక అంతర్భాగ డ్రైనేజీ వ్యవస్థ మాట అటు ఉంచితే మురుగు కాలువ వ్యవస్థ నగరంలో అస్తవ్యస్తంగా ఉందని ఇలా చెప్పుకుంటూ పోతే నువ్వు చేయని అభివృద్ధి చాటడంత లిస్ట్ ఏ ఉందని.. నువ్వు ఇలాంటి కార్యక్రమాలు ఎన్ని చేసినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ఈసారి కచ్చితంగా జనసేన టీడీపీ పార్టీలకే ప్రజలు పట్టం కడతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీరమహిళలు జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## అగ్నిప్రమాద భాదిత కుటుంబానికి జనసేన ఆర్థిక సాయం

శతఘ్ని న్యూస్: అమలాపురం రూరల్: శనివారం రాత్రి అమలాపురం రూరల్ మండలం సాకుర్రు గ్రామంలో జనసైనికుడు బొలిశెట్టి శివకు చెందిన ఇల్లు అగ్ని ప్రమాదంలో పూర్తిగా కాలిపోవడంతో అతని కుటుంబం రోడ్డున పడ్డారు. విషయం తెలుసుకున్న అమలాపురం పార్లమెంట్ జనసేన పార్టీ ఇంఛార్జి డి.ఎం.ఆర్ శేఖర్ మరియు జనసేన నాయకులు, తెలుగుదేశం అమలాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ ఆనందరావు మెట్ల రమణబాబు చేరుకుని వారితో మాట్లాడి ఆ కుటుంబానికి తక్షణ సాయంగా జనసేన శ్రేణుల తరపున 50 వేల రూపాయిలు నిత్యవసర వస్తువులు అందించారు.

ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ యాళ్ళ నాగ సతీష్, సీనియర్ నాయకులు లింగోలు పండు, ఆర్.డి.యస్.ప్రసాద్, పోలిశెట్టి బాబులు, డాక్టర్స్ సెల్ రాష్ట్ర కార్యదర్శి నాగ మానస, అల్లాడ రవి, నల్లా వెంకటేశ్వర రావు, పోలిశెట్టి కన్నా, కంకిపాటి గోపి, మద్దింశెట్టి ప్రసాద్, చేట్ల మంగతాయారు, పాలూరి నారాయణ స్వామి, గంధం శ్రీను, నల్లా మూర్తి, సత్తిబాబు, రంకిరెడ్డి కృష్ణ, రంగాపురపు దొరబాబు, నిమ్మకాయల సాయి, యర్రంశెట్టి సాయి మరియు జనసైనికులు నాయకులు పాల్గొన్నారు.



## అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన పితాని బాలకృష్ణ

శతఘ్ని న్యూస్: ముమ్మిడివరం నియోజకవర్గం: తాళ్లరేవు గ్రామంలో పెంకె బాబ్జి షాప్ నందు మట్టపర్తి తాతారావు అద్దెకు నడుపుచున్న పాన్ షాప్ పూర్తిగా అగ్ని ప్రమాదానికి గురి అయ్యింది. విషయం తెలుసుకున్న ముమ్మిడివరం నియోజకవర్గ ఇంచార్జ్ పితాని బాలకృష్ణ వారి షాప్ ను చూసి, వారిని పరామర్శించారు. వీరివెంట అత్తిలి బాబురావు, దూడల స్వామి, గుద్దటి విజయ్, సుందరపల్లి సత్యనారాయణ, మర్తుర్తి సత్య మణికంఠ, వంగా సీతారాం ఉన్నారు.




SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 29 జనవరి 2024




## ప్రజలకు న్యాయం జరగాలంటే జనసేన – టిడిపి పార్టీలను ఆశీర్వదించండి: వాసగిరి మణికంఠ




శతఘ్ని న్యూస్: రాయదుర్గం నియోజకవర్గం, కనేకల్ మండలం జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం మరియు జనసేన–టిడిపి పార్టీల ఆత్మీయ సమావేశం రాయదుర్గం నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ కరే గౌడ మంజునాథ్ గౌడ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా మాజీ మంత్రివర్యులు కాలువ శ్రీనివాసులు, జనసేన గుంతకల్ నియోజకవర్గం సమన్వయకర్త వాసగిరి మణికంఠ మరియు జనసేన–టిడిపి పార్టీల కుటుంబ సభ్యులు సమక్షంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం వాసగిరి మణికంఠ సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఒక్క ఛాన్స్ ఒక్క ఛాన్స్ అని ఈరోజు మా కంస మామ నిరంకుశ పాలనలో ఆంధ్ర రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని వర్గాల ప్రజలు తీవ్రంగా నష్టపోయారన్నారు. ముఖ్యంగా మైనార్టీలకు సంబంధించి రంజాన్ తోఫా, దుల్హన్ స్కీం లాంటి సంక్షేమ కార్యక్రమాల్ని పక్కన పెట్టడం. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల కార్పొరేషన్లను నిర్వీర్యం చేయడం. గత ప్రభుత్వంపై కక్ష కారణంగా రాయదుర్గంలో గతంలో చేస్తున్న అభివృద్ధి పనులన్నీ నిలిపివేయడం, మొన్నటి వరకు కాపు కాసిన ప్రస్తుత ఎమ్మెల్యేని అసమర్థుడు అని తీసిపారేయడం, ఆయన అసమర్ధ పాలనను ఆయనే ఒప్పుకున్నట్టు అని అన్నారు, ఇలాంటి సందర్భంలో మనల్ని అభివృద్ధి వైపు నడిపించే సమర్థత ఉన్న మాజీ మంత్రివర్యులు కాల్వ శ్రీనివాసులు అన్నను, యువ నాయకుడు మంజునాథ్ లాంటి వాళ్ల నాయకత్వాన్ని ఆశీర్వదించి రాబోయే రోజుల్లో జనసేన టిడిపి సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు ఒక్కరు కృషి చేయాలని ఉద్ఘటించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున జనసేన పార్టీ నియోజకవర్గం పట్టణ, మండల నాయకులు కనేకల్ మండల అధ్యక్షులు రవికుమార్, హర్షవర్ధన్, శివరాజ్, మహబూబ్ బాషా, సికందర్, మాల్యం రాము, పోతప్ప, ప్రశాంత్, లాలుస్వామి, వన్నూర్, రాజశేఖర్, రంజిత్ కుమార్, ఆఫ్రిది మరియు తెలుగుదేశం ముఖ్యనాయకులు లాలెప్ప, సుదర్శన్, నవీన్ కుమార్, సందీప్, మారుతీ జనసేన, టిడిపి పార్టీల కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జగన్ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి ప్రజలు సిద్ధం



శతఘ్ని న్యూస్: విజయనగరం: జగన్ 'సిద్ధం' అని చెప్పడం కాదని, ఆయన్ను దించేందుకు ప్రజలే సిద్ధంగా ఉన్నారని జనసేన నేత గురాన అయ్యలు అన్నారు. ఆదివారం జీఎస్ఆర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వైఎస్ జగన్ లేనివి ఉన్నట్టు తడబడకుండా అబద్ధాలు చెప్పుతున్నారని ఎద్దేవా చేశారు, జగన్‌ను ఓడించేందుకు ఎన్నికలు ఎప్పుడొస్తాయా అని ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ, జనసేన కూటమి విజయాన్ని ఎవరూ ఆపలేరని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి జగన్ బటన్ నొక్కుతూ ఏటా కోట్లాది రూపాయలను దోచేస్తున్నారని విమర్శించారు. జగన్ వ్యవస్థలను నిర్వీర్యం చేశారని, అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆరోపించారు. విజయమ్మ ఎక్కడ ఉన్నా సురక్షితంగా ఉండాలని, వివేకానంద బలైనట్టు బలి చేస్తారన్న అనుమానాలు వున్నాయన్నారు. కేంద్రం విజయమ్మకు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల క్షేత్రంలో మహాభారత యుద్ధమంటూ స్క్రిప్ట్ చదివిన జగన్ దుర్యోధనుడని విమర్శించారు. జగన్ చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో యువతకి ఉపాధి అవకాశాలు, ఉద్యోగాలు, పరిశ్రమలు లేకుండా చేశారని ఆరోపించారు. మద్యపాన నిషేధం, సిపిఎస్ రద్దు, పోలవరం నిర్మాణం లాంటి హామీలేవీ నెరవేర్చలేదన్నారు. తండ్రి ఫోటో చూపి ఓటేయాలని అడుక్కొని, అధికారంలోకి వచ్చాక వైఎస్ఆర్ ఫోటో పక్కన జగన్ ఫోటో పెట్టారని, తరువాత వైఎస్ఆర్ బొమ్మ ని పూర్తిగా మాయం చేసి పథకాలకు జగన్ పేరు పెట్టుకోవడం శోచనీయమన్నారు. రెడ్డి సామాజిక వర్గానికే అన్ని పదవులు కట్టపెట్టి, మిగిలిన కులాల నాయకులకు అన్యాయం చేశారన్నారు. జగన్ బీసీలను గుర్తించకపోవడం శోచనీయమన్నారు. జగన్ కు నిజంగా బీసీలపై ప్రేమ వుంటే విజయనగరంలో బీసీలకు ఎమ్మెల్సీ పదవి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. విజయనగరం నియోజకవర్గం బీసీలకు కేటాయించే దమ్ముందా అని సవాల్ చేశారు. జగన్ పరిపాలన దరిద్రంగా వుందని, కాబట్టే ఏ పార్టీ ఆయనతో పొత్తు పెట్టుకోవడానికి ముందుకు రావడం లేదన్నారు. అభివృద్ధి పేరుతో వైకాపా పాలకులు దోచుకోవడం దారుణమన్నారు. గుంకలాంలో ఇళ్లులో భారీ స్కాం జరిగిందని, స్థానిక ఎమ్మెల్యే బినామీ పేర్లతో దోచుకున్నారని ఆరోపించారు. ఇతర మతాలంటే ఖాతరు లేని జగన్ ఓ శిలువ ఆకారంలో ఏర్పాటు చేసిన మ్యాట్ పై నడిచి క్రిస్టియన్ల మనోభావాలను దెబ్బతీశారని ఆరోపించారు. జిల్లాలో పొత్తుల్లో భాగంగా ఎక్కడా సీట్లు ఎవరికీ కేటాయించలేదన్నారు. పొత్తు ధర్మంతో ముందుకు వెళ్తూ సంయమనం పాటిద్దామని టిడిపి, జనసేన పార్టీ శ్రేణులకు సూచించారు. అవేశంతో తీసుకునే తప్పుడు ఆలోచనలు, నిర్ణయాల వల్ల ప్రజలు నష్టపోకూడదన్నారు. సీట్ల కేటాయింపు అధినేతలకు వదిలిపెట్టి, ఉమ్మిడిగా కష్టపడి జగన్ రాక్షస పాలనను అంతమొంది రామరాజ్యం తీసుకువద్దామని పిలుపునిచ్చారు.

## మంగళగిరి ప్రీమియర్ లీగ్ మ్యాచ్ కు హాజరైన జనసేన నాయకులు

శతఘ్ని న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకోని మంగళగిరి నియోజకవర్గ తెలుగు యువత ఆధ్వార్యాన నారా లోకేష్ క్రీడా ప్రాంగణం(భోగి ఎస్టేట్స్)లో జరుగుతున్న మంగళగిరి ప్రీమియర్ లీగ్ –2 (2024) పోటీలు ఆదివారం ఆఖరి దశ సందర్భంగా విజేతలకు బహుమతులు ప్రదానం కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నాయకుల ఆహ్వానం మేరకు జనసేన పార్టీ రాష్ట్ర చేనేత వికాస విభాగం ఛైర్మన్ మరియు మంగళగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు మరియు జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



